మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 21 సెప్టెంబరు 2024 పేజీలు 8

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది సమయాపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం ఆమె వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, సబ్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పిహెచ్ సిలు, సబ్ సెంటర్లలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలలు,వాటి ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అంతేకాక ఫీవర్ సర్వేను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీన గ్రామ హెల్త్ ,శానిటేషన్, న్యూట్రిషన్ దినోత్సవం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. పిహెచ్ సిలు, సబ్ సెంటర్లలో సిబ్బంది, మెడికల్ సామాగ్రి కొరత ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మ తదితరులు ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుకు నిధులు విడుదల చేస్తాం.

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుకు నెలవారిగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి ప్రాధాన్యత కల్పించి పూర్తి చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం అయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు సాగునీరు అందించనున్న అచ్చంపేటనియోజకవర్గంలోని మన్నేవారిపల్లి వద్ద ఉన్న ఎస్ ఎల్ బి సి సొరంగంను పరిశీలించారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతినెల 14 కోట్ల రూపాయలు అవుతాయని ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనాల మేరకు ప్రతినెల క్రమం తప్పకుండా 14 కోట్ల రూపాయల నిధులను ఆర్థిక శాఖ ద్వారా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ,ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసుకొని టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అంతేకాక డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను సైతం పూర్తి చేస్తామని, భువనగిరి,నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, అచ్చంపేటనియోజకవర్గంలోని అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపడుతామని తెలిపారు. నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే బ్రాహ్మణ వెల్లేముల, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ, బునియాధిగాని కాలువ లను పూర్తి చేస్తామని చెప్పారు. అంతేకాక ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సైతం ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తామన్నారు. నీళ్ల కోసం తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ధ్యేయమని ,అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను విభజించుకొని నిధులను మంజూరు చేసి వాటి పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఎస్ ఎల్ బి సికి సంబంధించిన మిషన్ రిపేరికి అమెరికాకి వెళ్లి బేరింగ్ తెచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, అంతేకాక 42 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేశామని ఆయన తెలిపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను చేస్తూనే టన్నెల్ పనులకు సంబంధం లేకుండా సాగునీరు వచ్చే లిప్ ఇరిగేషన్లకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ఫారెస్ట్ క్లియరెన్సును పూర్తి చేయాలని, అలాగే నాగార్జునసాగర్ ప్రాజక్ట్ లెఫ్ట్ కెనాల్ లైనింగ్ పూర్తి చేయాలని, హై లెవెల్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలను రూపొందించి పంపాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో కోరారు. నక్కలగండి,ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్లో ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే మంజూరు చేస్తామని, అలాగే ఎస్ ఎల్ బి సి కి ప్రతినెలా అయ్యే బిల్లులను ఆర్థిక శాఖ నుండి ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి ప్రపంచంలోనే అతిపెద్ద గ్రావిటీ కెనాల్ అని,నాలుగు లక్షల ఎకరాలకు నీరంధించే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు వ్యయం 4000 కోట్లకు పెరిగిందని అన్నారు. తాము చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో మిగిలిన 30,40 శాతంప్రాజెక్టులన్నింటితోపాటుగత ప్రభుత్వం చేపట్టిన వాటిని సైతం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బిసి టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం 4400 కోట్ల పెంచి శుక్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ప్రకటించారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఎస్ఎల్బిసీ ప్రాజెక్టు ద్వారా 2027 సెప్టెంబర్ 20 నాటికి సాగు నీటిని అందిస్తామని ఆయన తెలిపారు. ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు. ఎస్ఎల్బిసీ తో పాటు, డిండి ప్రాజెక్టును సైతం ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పెండింగ్లో ఉన్న అటవీశాఖ అనుమతులు తీసుకువచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు తీసుకుంటామని ,ఈ విషయమై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి ని కోరారు. రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన సొరంగం తవ్వకం పనులు చేపట్టాలని, డిండి ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా తమ ప్రభుత్వం తీసుకుంటుందని, తగిన స్థాయిలో నిధులు ఇచ్చి పూర్తి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ, బునియాది గాని కాలువలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువల ద్వారా 365 రోజులు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నందున వీటికి వెంటనే ఆమోదం ఇవ్వాలని ఉపముఖ్యమంత్రితో కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులకు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్ని మిగతా 2లో

# రిజర్వాయర్ నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

## - మల్లమ్మ కుంట రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణం వేగంగా, సమర్థవంతంగా పూర్తయ్యేలా క్రమ పద్ధతిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. శుక్రవారం వడ్డేపల్లి మండలంలోని తనగల గ్రామంలో నిర్మించవలసిన మల్లమ్మ కుంట రిజర్వాయర్ ప్రదేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు తో కలికి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం అవసరమైన స్థలంలో ప్రభుత్వ భూమి ఎంత ఉంది, పట్టా భూమి ఎంత ఉందన్న వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ మ్యాప్‌ను సమీక్షించి నీటి పంపిణీ మార్గాలు, ప్రత్యేకంగా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా పంపింగ్ స్టేషన్ల స్థానం, వాటి సామర్థ్యం, రిజర్వాయర్‌కు నీటి ప్రవాహం, సహజ అవరోధాలు, బండ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం వంటి అన్ని కీలక అంశాలను విశ్లేషించి, ఆ విషయాలను అమలు చేయడానికి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలను అందించారు. రిజర్వాయర్ నిర్మాణం కోసం భూమి సేకరణ, పంపింగ్ స్టేషన్లు, బండ్ నిర్మాణం పద్ధతులను పకడ్బందీగా అమలు చేయాలని, సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని కోరగా, వారికి న్యాయం చేసే విధంగా సరైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఈ. విజయ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ జోషి, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులుపాల్గొన్నారు.

## పైపులైన్‌ల లీకేజీలతో 48 గంటల పాటు

# నీటి సరఫరా బంద్

## - మిషన్ భగీరథ ఈఈ పుట్ట వెంకట్ రెడ్డి




**నర్వ మేజర్ న్యూస్:** తేది 21-09-2024 ఉదయం 6:00 గంటల నుండీ 23-09-2024 ఉదయం 6:00గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మహబూబ్‌నగర్ మిషన్ భగీరథ ఈఈ పుట్ట వెంకట్ రెడ్డి తెలిపారు. మరికల్ నుండి నారాయణపేట పోయే దారిలో మరికల్ ఊరి చివర మిషన్ భగీరథ పైపులైన్ 4 ప్రదేశాలలో లీకేజీ అవుతున్నందున లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట మరియు మక్తల్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని (దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా మరియు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల్ మరియు నారాయణపేట మున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు మరియు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి, పరశురాం కు డాక్టరేట్....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశి పల్లి గ్రామానికి చెందిన పి, పరశురాం ఓయూ నుండి శుక్రవారం డాక్టరేట్ పట్ట అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తారమతి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పరుశురాం ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంట్ నుంచి ప్రొఫెసర్ సి, గణేష్ పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆన్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏ సోషలజికల్ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఓయూ పరీక్షల విభాగం పి, పరశురామ్ కు డాక్టరేటును ప్రకటించింది, 2010-12 సంవత్సరంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి ఎం,ఏ సోషియాలజీ కోర్సు చదివిన పి, పరశు రాం మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు, ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టర్ పట్టా అందుకున్నారు, తన పరిశోధనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిచంద్ జయంతి వేడుకలు..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** ప్రముఖ గాయకుడు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ సాయి చంద్ జయంతి సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ చౌరస్తాలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాలువురు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప గాయకుడని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి. శేఖర్ ముదిరాజ్. జంగిలి నిరంజన్. బాలస్వామి. లింగం. ఆనంద్. అశోక్. హనుమంతు నాయక్. కొండల్ యాదవ్ చంద్రశేఖర్ శ్రీనివాసులు జగ్గు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గేట్ ధర్నా నిర్వహించిన ఆర్టీసీ కార్మికులు.....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి డిపో ముందు గేటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ సహాయ కార్యదర్శి రాజబాబు, రీజియన్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య లు మాట్లాడుతూ ఆర్టీసీకి రావాల్సిన నెలకు 430 కోట్లు రియంబర్స్ చేయాలని, పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీస్ లు రూట్ సర్వే చేసి రన్నింగ్ టైం ఇవ్వాలన్నారు, అన్ని ఖాళీలు రెగ్యులర్ ప్రాతిపదిక నియామకాలు చేపట్టాలని, టిమ్స్ లో అవసరమైన మార్పులు చేయాలన్నారు, మహాలక్ష్మి స్కీం నేపథ్యంలో కార్మికులపై అయిన కేసులను సానుభూతితో లిఫ్ట చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ఎన్నికలు జరపారని, సిసిఎస్ డెలిగేట్స్ కోసం ఎన్నికలు జరపడానికి అనుమతించాలన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు పరిపూర్ణయ్య, నాగయ్య, రాజగోపాల్, ఆనంద్, అంజయ్య, రాములు, సురేష్, రాజు తదితర కార్మికులు ఉన్నారు.

## విద్యుత్ ఘాతుకానికి గురై మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతి....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వీరపాకుల ఎల్లయ్య (45) గురువారం రాత్రి వేపూరులోని వ్యవసాయ పొలంలో ట్రాన్స్ఫార్మర్ దించుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతుకానికి గురయ్యాడు. వెంటనే గమనించిన గ్రామస్తులు ఆటోలో ఎల్లయ్యను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం ఎల్లయ్య మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ఆసుపత్రికి చేరుకొని ఎల్లయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం కల్పించారు, జైపాల్ యాదవ్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుకు నిధులు విడుదల చేస్తాం.



(మొదటిపేజీ తరువాయి)

వేగవంతం చేసేందుకు ప్రత్యేకించి ఎస్ఎల్బీసీ వద్ద సమీక్షను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అన్ని నియోజకవర్గాలలోని ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ కు సంబంధించి మరమత్తులో ఉన్న 4 వ పంపును మూడు రోజుల్లో మరమ్మత్తు పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.ఉదయసముద్రం బ్రాహ్మణ వెల్లెముల కింద భూసేకరణకు సంబంధించి 37 కోట్ల రూపాయలు విడుదల చేస్తే రెండు నెలల్లో చెరువులన్నింటిని నింపుతామని ,దీని ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి మండలాల్లో సుమారు 70000 ఎకరాలు చెరువుల ద్వారా పండుతాయని తెలిపారు. ఏఎంఆర్పి శాశ్వత పరిష్కారం కాదని గతంలోనే తాను గుర్తించానని,అందుకే ఎస్ఎల్ బీసీ మాత్రమే శాశ్వత పరిష్కారంగా భావించి 2004లో మేనిఫెస్టోలో చేర్పించడం జరిగిందని, శ్రీశైలం నీరు డెడ్ స్టోరేజ్ కి వెళ్లినప్పటికీ ఎస్ ఎల్ బి సి ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరుఅందించవచ్చు అని, ఎస్ఎల్బీసీని త్వరితగతిన పూర్తి చేసేందుకు నెలకు 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి తో కోరారు. అలాగే నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యతపై పూర్తి చేయాలని ,ప్రతి నెల ఎస్ఎల్బీసీని సమీక్షించాలని కోరారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను నింపుకోవచ్చని, అలాగే పిల్లాయిపల్లి కాలువ, బునియాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ,డిండి ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర స్థాయిలో ఫారెస్ట్ క్లియరెన్సుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఇరిగేషన్ శాఖ మంత్రికి సూచించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పెండింగ్ లో పడ్డాయని తెలిపారు దేవరకొండ నియోజకవర్గంలో కొత్తగా మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రితో కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు నీరు అందేందుకు మోటార్లను నియంత్రించాలని అప్పుడే చెరువులను నింపుకోవచ్చని అన్నారు. తుంగతుర్తి ,మద్దిరాల మండలాలలో సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన కేతిరెడ్డి కాలువ 50 ఏళ్లుగా ఎవరు పట్టించుకోలేదని, 13 కోట్ల రూపాయలు విడుదల చేస్తే కాలువ లైనింగ్ పూర్తిఅవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇదివరకే మంజూరై పరిపాలన అనుమతి వచ్చిందని, త్వరలోనే దానికి శంకుస్థాపన చేయాలని కోరారు .అలాగే తన నియోజకవర్గంలో డిండి ప్రాజెక్టుకు సంబంధించి హై లెవెల్ బ్రిడ్జ్ ని మంజూరు చేయాలని, ఒకటవ డిస్ట్రిబ్యూటరీని ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న భూసేకరణనుపరిష్కరించాలని ,అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు కింద ఆర్ అండ్ ఆర్ లో భాగంగా మన్నేవారిపల్లె కింద ఇండ్లు కోల్పోయిన వారికి ఇచ్చినట్లుగానే నష్టపరిహారం ఇవ్వాలని ,అలాగే వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టుల కింద భూములు, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలలో గతంలో మైనర్లుగా ఉన్నవారు ప్రస్తుతం మేజర్లుగా అయినందున వారిని కూడా నష్టపరిహారం, ఉపాధి జాబితాలో చేర్చాలని, పెల్లి పాకుల కాల్వ కింద రీ సర్వే చేయించి అర్హత ఉన్న వారందరికీ ఆర్ అండ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఈదుల గండి పై సైతం రీసర్వే చేయించి ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, సింగరాజుపల్లి రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నక్కలగండి కింద ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని ,డిండి కింద 400 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని వారికి పునరావాసం కల్పించాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు . ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సవరించిన అంచనాలను తయారు చేస్తున్నారని తెలిసిందని, ఈ ప్రాంతంలోని రైతులు, గిరిజనులకు ఉపయోగపడే విధంగా నూతన ప్రతిపాదనలు ఉండాలని అన్నారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అంతకుముందు చీఫ్ ఇంజనీర్ వి. అజయ్ కుమార్ నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా యస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ, నల్గొండ జిల్లా ఎస చంద్ర పవార్, అదనపు కల అచ్చంపేట కల్వకుర్తి ఆర్డిఓలు మాధవి, శ్రీను, ఎస్ ఎల్ బి సి నిర్మాణ సంస్థ జయప్రకాష్ పంకజ్ గౌర్, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ నందు వ్యక్తిత్వ వికాస ప్రేరణా కార్యక్రమాలు.



**ఐజ.మేజర్ న్యూస్ :** ఐజ పట్టణములోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ నందు వ్యక్తిత్వ వికాస ప్రేరణా కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంజోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యా అధికారి రవీందర్ ఆదేశాల మేరకే నిర్వహించాం.10వ తరగతి లో మంచి ఉత్తీర్ణత శాతం, జీవితం లో ఎదగాలని వక్తలు తెలియచేసారు. శ్రీనివాస్ సైకాలజిస్ట్ రవీందర్ ధీర సైకాలజిస్ట్ పాల్గొనీ విద్యార్థులకు ఎన్నో విషయాలను తెలియ చేశారు. జీవితం లో స్వంతంగా లక్ష్యం కల్గి ఉండాలి, తనమీద తనకు నమ్మకం ఉండాలి. క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత కలిగి వుండాలి. సమాజిక బాధ్యతా, చట్టము పట్ల గౌరవం కల్గి ఉండాలని తెలియచేసారు. కార్యక్రమం లో 10వ,9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు దయాళ్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు శర్మ, భాస్కర్, రాజేందర్,%స్త్రజ% స్వామి, మంజువాణి,నరసింహులు, లక్ష్మి నారాయణ్,తిమ్మప్ప, తిమ్మప్ప, ప్రభ, అరుణా, ప్రభుదాస్ పాల్గొన్నారు.

## డిఎస్ఆర్సి కౌన్సిలర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు టిజి-ఎస్ఎసిఎస్ విభాగంలో డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ పోస్టు-(1) కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్ట్ కు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ/ డిప్లొమా సైకాలజీ/ సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ హ్యూమన్ డెవలప్మెంట్ నర్సింగ్ విద్యలో ఒక సంవత్సరం అనుభవం తర్వాత పీజీ డిగ్రీ డిప్లమా వర్కింగ్ ఫీల్డ్ ఆఫ్ కౌన్సిలింగ్/ హెల్త్ సెక్టార్, ప్రేఫేరబ్లి హెచ్ఐవి ఎయిడ్స్ లేదా గ్రాడ్యుయేట్ సైకాలజీ సోషల్ వర్క్/ నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల అనుభవం తర్వాత గ్రాడ్యుయేషన్ ఆఫ్ వర్కింగ్ హెల్త్ సెక్టార్ విద్యార్హతలు కలిగి, వయస్సు 21 నుంచి 45 సంవత్సరములోపు గలవారు అర్హులని తెలిపారు. ఈ అర్హతలు ఉన్న అభ్యర్థులు తమ యొక్క రెస్యూమ్స్ ను పత్రిక ప్రకటన ప్రచురితం అయినప్పటి నుంచి 15 రోజుల లోపు జిల్లా ఆసుపత్రి ఆఫీస్ యొక్క పని వేళలో సమయం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇవ్వగలరని ఆయన కోరారు.

## లబ్బిదారులు రు.500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రలను పంపిణీ





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని రైతు వేదిక లో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత్, గ్రామ లబ్బిదారులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మదనాపురం( కొత్తకోట) మేజర్ న్యూస్:** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేశారు కానాయా పల్లి లో పండగ వాతావరణం నెలకొంది శుభాకాంక్షలు తెలియజేయడానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు కానాయపల్లి కీ చేరుకొని కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిన్ రెడ్డి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్ రాములు యాదవ్, మాజీ ఎంపిటిసి సత్యం యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత సాయి చందు జన్మదిన వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో గ్రంథాలయం దగ్గర దిగవంత సాయి చందు జన్మదిన వేడుకలు బి ఆర్ఎస్ నాయకులు ఘనంగా జరిపారు సాయి చందు మరణం దళిత జాతికి తీరని లోటు అని మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్అన్నారు. సాయి చందు మరణం దళిత జాతి తో పాటు బడుగు బలహీన వర్గాల వరకు వారికి తీరనిలోటని మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్ పేర్కొన్నారు. శుక్రవారం మదనాపురం మండల కేంద్రంలో సాయిచంద్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం పోరాటం చేసిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, దేవరకద్ర నియోజకవర్గ మహి అధ్యక్షురాలు జయంతి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, కోట్ల తిరుపతయ్య, ఆ వుల బాలకృష్ణ మాసన్న యాదవ్, మాజీ సర్పంచ్ రామ్ నారాయణ, వెంకటేష్ యాదవ్, అచ్యుత్ రెడ్డి, పెంటయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, లక్ష్మీకాంతరెడ్డి,రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కనిమెట్ట లో రికార్డు పలికిన వినాయకుని లడ్డు వేలం



**మదనాపురం (కొత్తకోట) మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో యాదవ కాలనీ లో గణేష్ లడ్డూ వేలం పాటలో గ్రామ ప్రజలందరు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి నిమజ్జనానికి బయలుదేరుతున్న వినాయకుని చేతిలో లడ్డు వేలంపాట జరిపారు. ముంత రామచంద్ర యాదవ్ లడ్డు వేలం పాటలో 60,116 దక్కించుకున్నారు పందు వేలం పాటలో ఇంత చిన్న వెంకటన్న 11,116లకు వేలం పాటలో దక్కించుకున్నాడు వీరిపై గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతు పూజారులు వేదమంత్రాలు,ఆశీర్వచనాలతో రామచంద్ర యాదవ్, చిన్న వెంకటన్న యాదవ్ లకు లడ్డును అందజేశారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిర్బంధ కార్మికులకు జిల్లా కలెక్టర్ ఆర్థిక సాయం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మహేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ (08) మంది నిర్బంధ కార్మికులకు విముక్తి కల్పించి వారి జీవనోపాధి కొరకు తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున చెక్కు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గద్వాల మండలం వీరాపురం గ్రామంలోని ఇటుక బట్టిలో (08) మంది కార్మికులను నిర్బంధించి వారితో బలవంతంగా పనులు చేయించుకుంటు ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసిన వెంటనే వారిని విముక్తి కల్పించి వారి జీవనోపాధి కొరకు తక్షణ ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.

## లబ్బిదారులు రు.500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రలను పంపిణీ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని రైతు వేదిక లో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత్, గ్రామ లబ్బిదారులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ కు ఐజ అఖిల పక్ష కమిటి వినతి పత్రం

### - తప్పకుండా నడుపుతామని ఆర్టీసీ డిపో మేనేజర్ హామీ



**ఐజ, మేజర్ న్యూస్ :** ఐజ అఖిల పక్షి కమిటీ తరఫున మనవి చేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్రం రాకపూర్వము కర్నూల్ డిపో నుండి అయిజ మీదుగా రాయచూర్ బస్సులు ఎన్నో నడిచేవి తెలంగాణ వచ్చిన తర్వాత బస్సులు బంద్ అయ్యాయి.గద్వాల డిపో నుండి రాయచూరు బస్సులు ఉన్నాయి. ఐజ మీదుగా రాయచూర్ కు బస్సులు లేవనే విషయం మీకు తెలిసిందే. ఐజ నుండి మంత్రాలయం వరకు ఒక్క బస్సు మాత్రమే ఉన్నది. దీంతో సుమారు 15 గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాయచూరు నుండి మంత్రాలయం, ఆదోని తదితర ప్రాంతాల నుండి గట్టు మండలం అనేక ప్రాంతాల ప్రజలు తెలంగాణ బస్సు లేక తీవ్ర ఇబ్బందులకు.గురవుతున్నారు.కావున ఐజ నుండి బలిగెర మీదుగా ఎరగెర వరకు ఒక సెటిల్ బస్ నడపగలరని కోరుచున్నాము. ముఖ్యంగా ఆయా గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు ప్రైవేట్ వాహనాలపై, ఆటోలపై, ప్రయాణించి ప్రమాదానికి గుర వుతున్నారు.సుమారు 20 గ్రామా ల ప్రజలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కోల్పోతున్నారు. కావున ప్రజా సమస్యలపై త్వరగా స్పందించే మీరు ఈ విషయంపై కూడా తగు నిర్ణయం తీసుకొని ఐజ ఎరిగెర బస్సు నడిపితే మంచి కలెక్షన్లతో పాటు ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని మనవి చేయుచున్నాం.ఈ రూట్లో సంకాపురం, ఈడిగోని పల్లి, తుమ్మలపల్లి, మిట్టదొడ్డి, చాగదోన, చిన్నోనిపల్లి, ముచ్చోనిపల్లి, ఇందువాసి, బలిగెర, మాచర్ల,బోయిలగూడెం, చమన్ ఖాన్ దొడ్డి, గొర్లఖాన్ దొడ్డి, గట్టు లాంటి గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది. దయచేసి పరిశీలించి నిర్ణయం తీసుకోగలరు కోరిన కమిటీ.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, సిపిఐ ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, హనుమంతు, ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షులు బలిగెర ఏసన్న మాదిగ, బుడగ జంగం రాధాకృష్ణ, బాలరంగడు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం టైలరింగ్ కింద దరఖాస్తులు చేసుకున్న వారికి ట్రైనింగ్ సెంటర్ లో 7 రోజులు ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఎస్వీఎమ్ డిగ్రీ కాలేజ్ సమీపంలో ఉన్న ట్రైనింగ్ సెంటర్లో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ పథకం కింద ప్రయోజనాలను పొందేందుకు రుణ గ్రహీతలకు డిజిటల్ ఐడి, పీఎం విశ్వకర్మ డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కింది స్థాయి నుండి వచ్చిన వ్యక్తి కావడంతో అట్టడుగున ఉన్న నిరుపేదలు బలోపేతం కావాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చేతివృత్తుల వారికి ఆర్థిక సాయం అందించాలి ఉద్దేశంతో విశ్వకర్మ యోజన పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. శిక్షణ కాలంలో రుణాగ్రహితలకు పథకానికి సంభవించిన రూ.15,000 వరకు టూల్ కిట్ ప్రోత్సహకం అందిస్తుందని అన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో 7రోజుల ప్రాథమిక శిక్షణ పూర్తి అయిన తర్వాత రోజుకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రూ.లక్ష లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికి రూ.30 వేల సగం వడ్డీ, ట్రైనింగ్ ఖర్చు, రూ.15 వేల టూల్ కిట్టు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. 18 రకాల చేతివృత్తులు కార్పెంటర్, కమ్మరి, గోల్డ్ స్మిత్, కుమ్మరి, మేస్త్రీలు, చాప ,చీపుర్లు, మొదలగు పనిచేసే వారికి ఈ పథకం వర్తింపచేస్తుందని, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2029 వరకు దేశాన్ని మూడవ స్థానంలో నిలపాలని, అలాగే 2047వ సంవత్సరానికి స్వతంత్రం వచ్చి వందేళ్లు అవుతుందని అందుకే దేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, అసెంబ్లీ పోటీచేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, కౌన్సిలర్ రజక జయశ్రీ,బిజెపి సీనియర్ నాయకులు రజక నర్సింహులు, ఓబీసీ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ, తదితరులు హాజరయ్యారు.

## పునరావాస కేంద్రాలలో.. పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పునరావాస కేంద్రాలలో పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు పునరావాసం, పునరావాస కేంద్రాల పై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పునరావాస కేంద్రాలలో త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని, ముఖ్యంగా చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి గ్రామాల నిర్వాసితులను ఆర్ %డ% ఆర్ సెంటర్లకు వెంటనే తరలించాలన్నారు. బాధిత కుటుంబాలకు భూములను కేటాయించి, ప్లాట్లు, భవనాలు, పునరావాసం కోసం షిఫ్టింగ్ చార్జీలు, శ్రమ చార్జీలు, రోడ్లు, త్రాగునీరు మరియు విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నెట్టెంపాడు ప్రాజెక్ట్ పరిధిలో గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో భూమి స్వాధీనం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, చిన్నోనిపల్లి గ్రామంలో అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల మరియు విద్యుత్ వంటి పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ర్యాలంపాడు గ్రామంలో అన్ని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్ట్ పరిధిలో ధరూర్ మండలంలోని నాగర్ దొడ్డి గ్రామంలో విద్యుత్, అంతర్గత రహదారులు, గ్రామ పంచాయతీ మరియు ప్రాథమిక పాఠశాల వంటి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, తహసీల్దార్లు ఫీల్డ్ విజిట్లు చేసి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు.రేవులపల్లి, గర్లపాడు, ఉప్పేర్ గ్రామాలలో ఏవైనా పనులు పెండింగ్ ఉంటే, వాటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఇంజనీర్ రహీముద్దీన్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరమేశ్వరి, తహసీల్దార్ సరితారాణి, డిప్యూటీ తహసీల్దార్ మంగమ్మ పాల్గొన్నారు.

## పూడికతీత పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం, అమృత్ సరోవర్ ప్రాజెక్టు కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో చేపట్టిన అమృత్ సరోవర్ ప్రాజెక్టు కింద జిల్లాలలోని 10 మండలాలకు మొత్తం 69 చెరువులకు పూడికతీత పనులకు గాను 44 చెరువులలో పూడికతీత పనులు పూర్తి చేయడం జరిగినదని, మిగిలిన 25 చెరువుల పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. గట్టు మండలంలో 13 చెరువులకు గాను 6 పూర్తి కాగా 7 పురోగతిలో ఉన్నాయని, అలాగే కేటి దొడ్డి 11 చెరువులకు గాను 7 పూర్తి కాగా 4 పురోగతిలో ఉన్నట్లు, ధరూర్ మండలంలో 8 మంజూరు కాగా 8 పూర్తయినట్లు, గద్వాల్ మండలంలోని తొమ్మిది చెరువుల గాను 7 పూర్తి కాగా 2 పురోగతిలో ఉన్నట్లు, మల్దకల్ మండలంలోని 7 చెరువుల గాను 3 పూర్తి అయినట్లు 4 పురోగతిలో ఉన్నట్లు, ఇటిక్యాల మండలంలో 3 మంజూరు కాగా 2 పూర్తయినట్లు 1 పురోగతిలో ఉన్నట్లు, రాజోలి మండలంలో 1 మంజూరు కాగా 1 పూర్తయినట్లు, ఐజ మండలంలో 13 కు 8 పూర్తయినట్లు 5 పురోగతిలో ఉన్నట్లు, అలంపూర్ మండలానికి 2 కు 1 పూర్తయినట్లు 1 పురోగతిలో ఉన్నట్లు, ఉండవెల్లి మండలంలో 2 కు 1 పూర్తయినట్లు 1 పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. పూడికతీత పనులు పూర్తయిన చెరువులలో నీరు సమృద్ధిగా ఉందని, ఇటీవల వర్షాల వల్ల భూగర్భ జలాలు బాగా పెరిగాయని చెరువుల కింద ఉన్న రైతులు తరి పంటలు వేసుకుంటున్నారని, రైతుల కళ్ళల్లో ఆనందం రావడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు.

## జై శ్రీరామ్ యూత్ గణేష్ లడ్డు 40 వేలు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్ర గ్రామంలో జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద లడ్డు వేలం పాటలో కాయితి సుధీర్ మొదటి లడ్డూ ను రూ. 40116 వేలకు దక్కించుకున్నారు. అలాగే రెండవ లడ్డును చలమల వెంకటయ్య రూ. 24 116వేలకు దక్కించుకున్నారు. లడ్డు గ్రహీతలకు భక్త బృందవ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి లడ్డూలను అందజేశారు. అనంతరం భజ భజంత్రీలు నడుమ గణనాధుని గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రవీందర్ యాదవ్ .గౌడ్. తిరుపతి గౌడ్. అరవింద్ .శివ యాదవ్. సాయిరామ్. సాయి. శివ .అర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం విఫలం



**చారకొండ: మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఇచచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వికలాంగుల హక్కులు జాతీయ వేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు వికలాంగులకు రూ. 6వేలు పింఛను చెల్లిస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వలేదని గత ప్రభుత్వం ఇచ్చిన పించన్లు మాత్రమే అందుతున్నాయని అన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య అన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** మిలాద్ ఉన్ నబీ పర్వదినం పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూర్ నూరు మసీద్ ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు ముస్లిం యువకులు రక్తదానం చేశారు. అనంతరం ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ వహీద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం అనుసరించాలని, అదే సందర్భంలో అన్ని మతాలను గౌరవించాలని సూచించారు. రక్త హీనతతో బాధపడుతున్న అభాగ్యులకు అండగా ఉండాలని, కులమతాలకు అతీతంగా మానవీయత చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు కలాం పాష, సభ్యులు అహ్మద్ బిన్ అమీర్, మైనార్టీ నాయకులు అమీర్ మోసిన్, షబ్బీర్, అబ్దుల్, ఖలీం, మౌలాన, అబ్దుల్, అలీమ్, నావీద్, మహమూద్, జావిద్, ఇమ్రాన్, రియాజ్, ఫిరోజ్, అఖీల్, యూనుస్ తదితరులు ఉన్నారు.

## సవాయిగూడెం గ్రామాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సవాయిగూడెం గ్రామానికి సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కలిపించారు.డోర్ టు డోర్ సందర్శించి గ్రామ ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల యొక్క హాజరు శాతాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ ఎంపీ ఓ సుదర్శన్ పంచాయతీ కార్యదర్శి రెహానా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిచంద్ జయంతి వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమ గాయకుడు, తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వేద సాయిచంద్ యొక్క40 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని రజిని సాయిచంద్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ లో సాయిచంద్ జయంతి సందర్భంగా రజిని సాయిచంద్ యువసేన నాయకులు డిసీ. రాజశేఖర్, తోకలి రమేష్ నాయుడు లు కేకు కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాడిగి అరుణ్, కుమ్మరి వెంకటేష్, చంద్రశేఖర్, నాని, చాకలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణపయ్య

### - అట్టహాసంగా ఊరేగింపు, నృత్యాలు





**లింగాల, మేజర్ న్యూస్:** వినాయక చవితి పర్వదినాన పల్లెల్లోని వాడవాడలో ప్రత్యేక మండపాలలో కొలువై భక్తుల చేత భక్తిశ్రద్ధలతో పూజలు అందుకుంటున్న గణనాథులను నిర్వాహకులు అట్టహాసంగా ఊరేగింపు, నృత్యాల మధ్య నిమజ్జనానికి తరలిస్తున్నారు.శుక్రవారం మండల కేంద్రమైన లింగాల లోని 13 వ వార్డులో గణరుద్ర యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సాంప్ర దాయ రీతిలో గణనాథులకు పూజలు నిర్వహించారు. గణనాథుల వద్ద విశేష పూజలు అందుకున్న లడ్డు, ఇతర వస్తువులను నిర్వాహకులు వేలం వేశారు. గణేష్ విగ్రహ దాత నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు ఉల్లంగుండ్ల రాజు ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. యువతను ఏకతాటిపై తెచ్చి దైవభక్తి, దేశభక్తి ప్రేరేపించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని సన్మాన గ్రహీత ఉల్లంగుండ్ల రాజు అన్నారు. యువత సన్మానం సన్మార్గంలో నడుస్తూ సామాజి క సేవా కార్యక్రమాలలో ముందుండాలని, యువతకు అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం గణేష్ నిమజ్జనంలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో గణనాథుడిని లింగాలు పురవీధుల గుండా ఊరేగించారు. యువకుల డాన్సులు పిల్లల కేరింతలు, ఆనందోత్సవాల మధ్య బాయ్ బాయ్ గణేశ నినాదాల మధ్య బొజ్జ గణపయ్యలను ఊరేగిస్తూ సమీప చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నరసింహ, వెంకటేష్ ,నరేష్, కార్తీక్, రాకేష్, సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి మరియు నివారణ పై అవగాహన కలిగి ఉండాలి -

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కెవి స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి మరియు నివారణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయము(%×ఊజ% )నాగర్ కర్నూల్ ఆవరణలో హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ పై కళాజాత అవగాహన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ శుక్రవారం నుండి 31 అక్టోబర్ 2024 వరకు గ్రామాలలో పట్టణాలలో ఈ కళాజాత బృందం చే ప్రదర్శనలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కలగజేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య ఉప కేంద్రాలలో %ఎ×ఎ% స్క్రీనింగ్ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల పట్టణాల పాఠశాలలు మరియు కళాశాలలో ని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్,%ఊావీ% రేనయ్య, %జూవీ% రమేష్, కలెక్టరేట్ లోని ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వం మరింత వేగం పెంచండి....

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచన్న నరేందర్ రెడ్డి....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిజెపి సభ్యత్వం మరింత వేగం పెంచండి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి మాచన్న నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బోడ నరసింహా అధ్యక్షతన కల్వకుర్తి నియోజకవర్గ శక్తి కేంద్రల ఇన్చార్జిలు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి మాచన్న నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదులో యువత స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు, ఆశాభావంతో ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో సభ్యత్వం తీసుకుంటున్నారని, పార్టీ సూచన మేరకు ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని ప్రతి బూతులో రెండు వందల చేయించుటకు శక్తి కేంద్ర ఇన్చార్జిలు కృషి చేయాలని కోరారు, సమావేశంలో సభ్యత్వం నమోదు కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు బ్డొ నరసింహ, రూరల్ అధ్యక్షుడు సురేందర్ గౌడ్, బిజెపి నాయకులు బండేలా రాంచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, నిరంజన్ గౌడ్, గోరేటి నరసింహ, దండు శీను, నరేడ్ల శేఖర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, మట్ట వెంకటేష్ గౌడ్, యాదగిరి, సాయి లాల్, రామ్ రెడ్డి, శ్రీధర్, బాబి దేవ్, తదితరులు ఉన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ప్లేట్ లెట్స్ అందజేసిన రక్త దాత రాజు

### - రెడ్ క్రాస్ పిలుపుకు స్పందించి రక్తదాత



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న కొల్లాపూర్ కు చెందిన రాధ కు అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా యూత్ సమన్వయకర్త కుమార్ ను సంప్రదించడంతో ,జిల్లా కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ రాజు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ రక్తనిధి కేంద్రంలో ఎస్.డి.పి. ద్వారా ప్లేట్ లెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాత బైక్ మెకానిక్ రాజు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుంటాడని, నేడు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన ప్లేట్ లెట్స్ ను అందజేసి నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ప్రస్తుత సమాజంలో కుటుంబ సభ్యులే రక్తదానానికి ముందుకు రావడం లేదని, అలాంటిది ఏ సంబంధం లేకపోయినా తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న మెకానిక్ రాజు ను రెడ్ క్రాస్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజు కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ లు అంజనేయులు, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సమన్వయంతో అధికారులు కృషి చేయాలి

### - జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్.



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని గ్రామాలలో అభివృద్ధి పనుల పట్ల క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరులో డ్రై డే సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని డిపిఓ సురేష్ కుమార్ పరిశీలించారు. కిషోర్ బాలికలకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్లకు ఆయన ఆదేశించారు. గ్రామంలోని పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రతపై దృష్టి పెట్టి పారిశుద్ధ కార్మికులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రతి శుక్రవారం నాడు డ్రైడేను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీ ఓ నరసింహయ్య, పంచాయతీ కార్యదర్శి, ఆశ, అంగన్వాడి, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు, రోడ్లు, నీటి సమస్యపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని వెంకటరమణ కాలనీలో ఇండ్ల దగ్గర మురుగు నీరు చేరడం వలన దోమలు, ఈగలు వాలి చిన్నపిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, అలాగే వర్ష కాలం వచ్చిందంటే వర్షపు నీరు చేరి గుంతలు పడడం, నీరు ఆగడం వలన చిన్నారులు, పెద్దలు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని పేరుకే మున్సిపాలిటీ కానీ లోపల అంతా మురుగే అని కాలనీవాసులు అంటున్నారు, కాలనీలో చాలా రోజుల నుండి తాగడానికి మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడంలేదని, బోరు కూడా పాడైందని పలు సమస్యలు ఉన్నాయని, వెంటనే వెంకటరమణ కాలనీకి డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు బాగు చేయాలని స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి, ప్యాట వెంకటేష్,కుర్వ మల్లేష్, శ్రీధర్,సాయి, రఘు,వడ్వాట్ శ్రీనివాస్, మహమూద్,కురువ వెంకటేష్, మోసిన్, పవన్ కుమార్, సంతోష్, నర్సింలు, కురువ పాండు ,వెంకటరమణ కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దాహార్తి తీర్చిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



**మగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా నీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని శుక్రవారం బోరు మోటారు వేయించి నెరవేర్చరు. కొత్తపల్లి ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య



**మక్తల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పట్టణంలోని రెండవ వార్డ్ దండు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశాన్ని అభివృద్ధిలో, సంక్షేమంలో అగ్రగామిక నిలిపే విధంగా అహర్నిశలు పనిచేస్తున్నారని దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వము చేసినటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి ప్రజలను భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించాలని. ప్రతి బూత్ లో 250 సభ్యత్వాలకు తగ్గకుండా అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని కొండయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి సభ్యత్వ నమోదునియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసన్న బలరాం రెడ్డి జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి,విద్యాసాగర్, అర్బన్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, బీజేవైఎం మండల అధ్యక్షులు నర్సింహ, రామ్ రెడ్డి, నాగరాజు,166బూత్ అధ్యక్షులు టప్ప అశోక్ ,కృష్ణ ,రాములు , జీప్ రాము, బాల్ రెడ్డి, కురుమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**మదనపురం మేజర్ న్యూస్ :** కొత్తకోట మండల కేంద్రంలోని కానాయాపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి, జన్మదినం సందర్భంగా, వారి స్వగృహం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ జితేంద్రనాత్ రెడ్డి,అజ్జకోల్ మాజీ సర్పంచ్ సత్యం ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, పరశురామ్ రెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రొడ్డు గుంతలను పూడ్చిన యువకులు




**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని ఆశన్ పల్లి గేట్ నుండి లక్ష్మి పూర్ గ్రామం మధ్య లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పైన ఏర్పడిన గుంతలను గ్రామ యువకులు శుక్రవారం పూడ్చి వేశారు ఇలాంటి సామాజిక సేవలో యువకులు భాగస్వాములు కావాలని ఇలాంటి మంచి పనులు రాబోయే రోజులలో యువకులు ముందుండి చేయాలనీ గ్రామ యువకుడు రవీందర్ రెడ్డి వారిని అభినందిచారు.ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు రాజు, సుదర్శన్, నర్సిములు, లాలు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాల బారిన పడకుండా ఉంటారని డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి శ్రీనివాసులు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గునియా వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికి ఒకసారి ఇంటిలోని మంచినీటి వనరులైన నీటితోట్ల లోని నీటిని తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పాత నీటిని పారబోసి కొత్త నీటిని పట్టుకోవాలని సూచించారు దోమల లార్వా వృద్ధి చెందకుండా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని నివాస పరిసరాల్లో వాడిపడేసిన కొబ్బరి బోండ లు ప్లాస్టిక్ డ్రమ్ములో పూల కుండీల్లో నిలువ చేసిన పాత టైర్లలో ఎయిర్ కూలర్ లలో పగిలిన మట్టి కుండలో మట్టి చిప్పల్లో వాడని రుబ్బు రోళునిలువ నీరు లేక వర్షం నీరు చేరడం వల్ల దోమల సంతతి పెరిగి మనుషులను కుట్టడం వల్ల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఈగల వలన వచ్చే అతిసార వ్యాధి టైఫాయిడ్ జ్వరం వచ్చే ప్రమాదం ఉంది అని తెలిపారు వర్షాకాలం కాబట్టి గ్రామాల్లో అపరిశుభ్రత పరిస్థితులు ఉంటే అవకాశం ఉంది కాబట్టి గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పరస్పర సంబంధంతో ఎప్పటికప్పుడు గ్రామంలోని చెత్త మురికి నీరు నిలువ లేకుండా పారిశుద్ధ పనులు నిరంతరం శాస్త్రీయ పద్ధతిలో పూర్తి చేస్తే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జి శ్రీనివాస్ జి సిద్ధ గౌడ్ హెల్త్ అసిస్టెంట్ శోభారాణి నాగలక్ష్మి పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ తదితరులున్నారు.

## పి డి ఎస్ యు 50ఏళ్ల స్వర్ణోత్సవ సభ ను విజయవంతం చేయండి



**మాగనూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పి డి ఎస్ యు పోరుబాటలో 50 వసంతాల స్వర్ణోత్సవ సభ పోస్టర్ ను పి డి ఎస్ యు ప్రస్తుత, మాజీ నాయకులు ఆవిష్కరించరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల పోరు పతాక సమాజ చైతన్య దీపిక,సమరశీల పోరాటవేదిక, అవినీతి పై, ఆశ్రిత పక్షపాతం పై ఆగ్రహించిన జ్వాల సమస్యలతో రణం చేసి తెలుగునాట త్యాగమయపు, విప్లవబాటను విద్యార్థుల కు చూపిన దిక్సూచి పి డి ఎస్ యు. నాలుగక్షరాల పేరు పి డి ఎస్ యు కానీ, కోట్లాది మంది విద్యార్థులకు చలానాన్ని, కాదనాన్ని అందించిన సంస్థ అన్నారు. పిడిఎస్ యు గా పురుడు పోసుకొని1974 నుండి 2024 అక్టోబర్ 12,13 తేదీల నాటికీ 50 సం"లు నిండుతున్నది. హైదరాబాద్ ఉస్మానియా గడ్డమీద జార్జి రక్తంతో తడిసిన ఆ బిగిపిడికిలి పతాక జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, చాంద్ పాష స్నేహలత రంగవల్లి, రామన్నయ్య సాంబయ్య తదితరుల త్యాగమయ చరిత్రతో పులకరించింది. తెలుగునాట పరవశించింది. విద్యార్థి లోకంలో సంలీనం చెందింది. ఆ 50 వసంతాల సందర్భంగా ఈ సంవత్సరం స్వర్ణోత్సవం జరుపుకోవడానికి చారిత్రక సన్నివేశం వచ్చింది అన్నారు. ఈ నెల సెప్టెంబర్ 30 నా ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటరియం లో జరిగే సభకు పి డి ఎస్ యు విద్యార్థులు, సానుభూతిపరులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ పిడిఎసు యు నాయకులు వెంకటేష్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్ పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్, నాయకులు భూమనంద్, రమేష్, అనిత, పావని, నర్సమ్మ ,రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ షూటింగ్ బాల్ దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యం.శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శుక్రవారం రోజు జాతీయ షూటింగ్ బాల్ దినోత్సవం పురస్కరించుకొని మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి వందమంది బాలబాలికలు జాతీయ జెండాలు చేత బోని ,ఆటలతో ఆనందం, ఆరోగ్యమే మహాభాగ్యం, ఆటల వలన సంపూర్ణ ఆరోగ్యం ,ఆటల వలన బంగారు భవిష్యత్తు ఉంటుందని, నినాదాలు ఇస్తూ ప్రజల్లో అవగాహన కల్పించుటకు షూటింగ్ బాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక సీఐ జి.చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి ,అభినందనలు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి. గోపాలం మాట్లాడుతూ 1976 సెప్టెంబర్ 20 నుండి భారత దేశంలో జాతీయ షూటింగ్ బాల్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము ఘనంగా జరుపుకుంటారని, గత రెండు సంవత్సరముల నుండి మక్తల్ నియోజకవర్గం నుండి రాష్ట్రస్థాయిలో 86 మందిని, జాతీయస్థాయిలో 29 మందిని, అంతర్జాతీయ స్థాయిలో ముగ్గురిని నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ తరపున బాల బాలికలకు షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇచ్చి ఆడించామని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, మక్తల్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డివి చారి, నిర్వహణ కార్యదర్శులు పీఈటీలు అమ్రేష్, దామోదర్, జాతీయస్థాయి క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమమే నా లక్ష్యం

### - ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మూడవ రాము నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని మహబూబ్ గర్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నూతన అధ్యక్షులు రాము నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో లంబాడి భాషా గో ర బోలిని రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం కోసం, గిరిజన తండాలను రెవిన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని ఆయన తెలియజేశారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పకడ్బందీగా అమలు కోసం ఉద్యమం చేస్తామని తెలియజేశారు. అంతకుముందు నూతన జిల్లా కమిటీ సభ్యులతో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవ రాంబాల్ నాయక్ ఆదేశాల మేరకు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శిగా కాట్రావత్ రాజు నాయక్, గౌరవ అధ్యక్షులుగా కేతావత్ శంకర్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా యాదగిరి నాయక్, అసోసియేషన్ అధ్యక్షులుగా రత్నవాత్ శ్రీయ నాయక్, ఉపాధ్యక్షులుగా పాత్లావత్ పిక్కా నాయక్ ,కాట్రవ సీతారాం, వీరితోపాటు సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

## అమరచింతలో ఫ్రైడే-డ్రైడే శుభ్రత



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని నాలుగోవ వార్డులో పురపాలక ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైడే ను నిర్వహించారు. ఆ వార్డ్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చైర్పర్సన్. వి. మంగమ్మ పారిశుద్ధ కార్మికులకు ఆదేశించారు. పట్టణంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలను, పరిసరాలలోని చెత్తాచెదారం ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని ఈమె సూచించారు. ప్రతి శుక్రవారం నాడు డ్రైడేను పురస్కరించుకొని ఒక్కొక్క వార్డులో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. అమరచింత మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ యూసుఫ్, వార్డు ఆఫీసర్లు మునిస్వామి, గోపాల్, స్వామి, పురపాలక సిబ్బంది, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, పురపాలక పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు సత్య యాదవ్ పుట్టినరోజు



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న గార్లపాడు గ్రామపంచాయతీలోని బిజెపి నాయకులుసత్య యాదవ్ పుట్టినరోజు ను ఘనంగా జరుపుకోవడం జరిగిందని బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్సిళ్లు ,పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. బిజెపి నాయకులు సత్య యాదవ్ భవిష్యత్తులో మంచి పదవులు పొందాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, రాజు, శ్రీను, బాల్ రెడ్డి ,శ్రీనివాసులు గౌడ్ ,చెన్నయ్య, వెంకటయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం లింగంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సెప్టెంబర్ 22న సాయి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రైవేట్ కార్పొరేట్ వైద్య నిపుణుల చేత అన్ని రకాల మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని ఆర్గనైజర్ కిషోర్ బాబు చెప్పారు నవాబుపేట్ మాజీ ఎంపీపీ కర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ లింగంపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషమని మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సదాశివరెడ్డిని శుక్రవారం పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల ప్రారంభం నుంచి పోషకులుగా, పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పని చేశారని అన్నారు. శివారెడ్డి కుటుంబంలో పదిమంది పిల్లలు చదువుకున్నారని అన్నారు. ఎంపీపీగా పనిచేసిన కాలంలో ఎంతో సేవ చేశారని, ప్రస్తుతం మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతులకు సేవ చేసే అవకాశం లభించింది అన్నారు. అనంతరం శాలువాతో సన్మానించి, జ్ఞాపిక ను అందించారు. కార్యక్రమంలో హెచ్ ఎం రాజేష్ కుమార్, టీచర్లు సుజాత, తిరుపతి, శ్రీనివాస్, సౌజన్య, నమ్రత, అనిత, భారతి పాల్గొన్నారు.

## ఎర్రవల్లి మండలనూతన ఎమ్మార్వో గా ఎం.నరేష్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్ల ఎర్రవల్లి మండల ఎమ్మార్వో గా నరేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ నాద్రిపోతురాజు ఎమ్మార్వో ఎం నరేష్ కి శాలువా కప్పి పుష్పగుచ్చ ఇచ్చి శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా సోమనాద్రి పోతురాజు మాట్లాడుతూ మండలం లో వారసత్వంగా వచ్చే భూసమస్యలు మరియు ఇతర మండల ఆఫీస్ లో సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు, అలాగే మీరు నిర్వహించే విధులు సవ్యంగా జరగాలని కోరుకుంటు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలి శ్రీను,జాకీర్, కె.బీచూపల్లి,తిమ్మప్ప గౌడ్, విశ్వనాత్, బజారన్న,జి. వెంకటేష్,తిమ్మారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అడ్వెంచర్ క్యాంపు లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ జాతీయ అడ్వెంచర్ క్యాంపు లో 10 రోజులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ శుక్రవారం సర్టిఫికెట్స్ అందజేశారు. డా: ప్రావీన మాట్లాడుతూ ,సాహస కార్యక్రమాలలో కొండ చరియ ప్రాంతాలలో సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలనుంచి ప్రజలను ఏ విధంగా సంరక్షించాలనే అంశం లో శిక్షణ పొందారని, నార్కడ హిమాచల్ ప్రదేశ్ లో అత్యంత మంచు కురిసే ప్రాంతాలలో రాక్ క్లైమ్బింగ్, రివర్ క్రాసింగ్, రిపేల్లింగ్, ట్రెక్కింగ్, క్యాంపింగ్ మరియు నాయకత్వ లక్షణాలలో శిక్షణ పూర్తి చేశారని,ఈ సర్టిఫికెట్స్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి, విద్యా అవకాశాలలో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆఫీసర్ గా డాక్టర్ రవీందర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సుహాసిని పాల్గొన్నారు.

## రైతు వరి పంటలను పరిశీలించిన పాలెం శాస్త్రవేత్తల బృందం
### దేవరకద్ర వ్యవసాయాధికారి రాజేందర్ అగర్వాల్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం పెద్దరాజమ్మర్ గ్రామంలో శుక్రవారం నాడు పాలెం శాస్త్రవేత్తలు బృందం రైతుల వరి పంటల పొలాలను పరిశీలించి వరికి సంబంధించిన వరిలో కాండం తొలిచే పురుగు బ్యాక్టీరియా ఎండకు తెగులు నివారణ తెగులు నివారణ మరియు వరి పొలంలో యజమాన్యం వాటి చర్లపై ప్రజలకు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు భరత్ భూషణ్ రావు రామ్ రెడ్డి. డి విజయలక్ష్మి. దివ్యరాణి అలాగే వ్యవసాయ సంచాలకులు యశ్వంతరావు మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్ విస్తరణ అధికారి హరీష్ కుమార్. రైతులు సత్యనారాయణ అనంతయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులుగా ముడావత్ రాము నాయక్ ఎన్నిక



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్వర్గీయ పంతూ నాయక్ గిరిజన భవన్ లో శుక్రవారం లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ అధ్యక్షతన మహబూబ్ నగర్ జిల్లా నూతన కమిటి ఏర్పాటు చేశారు. ఈ కమిటి రాష్ట్ర అద్యక్షులు మూడావత్ రాంబల్ నాయక్ ఆమోదంతో ప్రకటించడం జరిగిందని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ అన్నారు. జిల్లా అధ్యక్షులుగా మూడవత్ రాము నాయక్, ప్రధాన కార్యదర్శిగా కాట్రావత్ రాజు నాయక్,గౌరవ అధ్యక్షులుగా కేతావత్ శంకర్ నాయక్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కేతావత్ యాదగిరి నాయక్,అసోసియేషన్అధ్యక్షులుగా రాత్లావత్ శ్రీను నాయక్,ఉపాధ్యక్షులుగా పల్యావత్ బిఖ్యానాయక్,కాట్రావత్ సీతారాం నాయక్, వద్యా తులసి రామ్ నాయక్,విస్లావత్ రాజు నాయక్,కాట్రావత్ పెంట్యా నాయక్,కాట్రావత్ రాములు నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా లావద్య లక్ష్మణ్ నాయక్,కడావత్ నరేందర్ నాయక్, సహాయ కార్యదర్శులుగా కాట్రావత్ రవి నాయక్,రామావత్ బిచ్య నాయక్,పాల్య మాన్య నాయక్,కాట్రావత్ నారాయణ నాయక్,మూడవత్ చంటి నాయక్,మూడవత్ రేఖ్య నాయక్,మూడవత్ శ్రీహరి నాయక్, కోశాధికారిగా సభావత్ దాక్య నాయక్, మహిళా అధ్యక్షురాలుగా వి. ప్రియాంక నాయక్, మహబూబ్ నగర్ జిల్లా కమిటిని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడావత్ రాంబల్ నాయక్ ఆదేశాల మేరకు ప్రకటించినట్లు లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ తెలిపారు. గిరిజన తండాల అభివృద్ధి కోసం, తండాల సమస్యల సాధనకై పోరాటం చేయడం కోసం జిల్లా నూతన కమిటిలో మాకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు ముడావత్ రాంబల్ నాయక్,రాష్ట్ర కార్యదర్శి,జిల్లా ఇన్చార్జి విస్లావత్ చందర్ నాయక్ లకు జిల్లా నూతన కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.రాబోవు రోజుల్లో లంబాడీ భాష గోర్ బోలి ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం, గిరిజన తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించడం కోసం,గిరిజనులకు12 శాతం రిజర్వేషన్ పకడ్బందీగా అమలు కోసం ఉద్యమిస్తామని నూతన జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు.

## జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలి
### - పిడమర్తి రవి మాజీ ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలని ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా శుక్రవారం నారాయణపేటకు యాత్ర చేరుకుంది. పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పిడమర్తి రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయం అన్నారు ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. ఈరోజు మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా కొడంగల్ నారాయణపేట్ మహబూబ్ నగర్ గద్వాల్ జిల్లాలలో యాత్ర ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిథ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజులకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మాదిగ ఐక్య కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా ఈనెల 30న బోనగిరిలో ముగింపు సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు కౌన్సిలర్ మహేష్, మాదిగ జేఏసీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు టీ మాధవ్ ,మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బోల్లికొండ వీరేందర్ ఎంహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, దేవరకొండ నరేష్,మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు, వజిత్, గణేష్ ,నారాయణపేట దళిత ప్రజాసంఘాల నాయకులు మాదిగ జేఏసీ నారాయణపేట నియోజకవర్గం కన్వీనర్ తాయప్ప, మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కే పాండు, బి రమేష్, చంటి, హనుమంతు, అంబేద్కర్ యువజన సంఘం లక్ష్మన్ ,నాయకులు కన్నయ్య, ప్రభు, బాబు, వినోద్ చెవుల హనుమంతు, బండ గొండ మాజీ ఎంపీటీసీ రాజు, ముస్తాపేట రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి చంద్ జయంతి - విజయవంతమైన రక్తదాన శిబిరం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సాయి చంద్ 41 వ జయంతిని శుక్రవారం జడ్చర్ల పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సాయి చంద్ జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ , లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో జడ్చర్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త కాల్వ రాధికారాంరెడ్డి జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ హాజరయ్యారు. కార్యక్రమా నిర్వాహకులు సభాధ్యక్షులు కాలువ రాధికా రాంరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లైన్స్ డాక్టర్ నటరాజ్, జడ్చర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కైలాష్ జవహర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొంగళి నాగరాజు తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా 41 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రజిని సాయి చంద్ మాట్లాడుతూ సాయి చందు తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసి రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోసినందుకు పాలమూరు బిడ్డగా ఎంతగానో గర్వపడేవారు అని, ఆయన అడుగుజాడల్లోనే తాము కూడా ముందుకు వెళ్లడం ఎంతో గర్వంగా ఉందని, సాయిచంద్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం భారీగా అభిమానులు తరలి రావడం తో సాయిచంద్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఇంకా బతికే ఉన్నారని అన్నారు. జయంతి వేడుకలను, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన జడ్చర్ల పట్టణానికి సామాజికవేత్తలైన కాల్వ రాధికారాంరెడ్డి అలాగే రెడ్ క్రాస్ సొసైటీ లైన్ క్లబ్ వారికి సాయిచంద్ అభిమానులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజుల దేవి, హాఫీజ్ ఉర్ రహమాన్, దత్తు కుమార్, ఫరీద్, చెన్నయ్య, విక్కీ, సాయి చంద్ అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తలపై నుండి దూసుకెళ్లిన లారీ మహిళ దుర్మరణం...
### - ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడడంతో ప్రమాదం...!



**బాలానగర్ మేజర్ న్యూస్ :** దురదృష్టవశత్తు ద్విచక్ర వాహనం మీద నుండి అదుపు తప్పి ఓ మహిళ రోడ్డుపై పడడంతో లారీ తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందిన విషాద ఘటన ఇది. స్థానికులు, మరియు బాలనగర్ ఎస్ఐ తిరుపాజి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన రెహన బేగం (45) అనే మహిళ తన కుమారుడితో కలిసి షాద్ నగర్ వైపు నుండి జడ్చర్ల వైపు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా బాలానగర్ చౌరస్తా వద్దకు రాగానే స్టాపర్ల వద్ద సదరు మహిళ కాలు తగలడంతో ? ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ! దీంతో కుమారుడు రోడ్డు పక్కన పడగా.. తల్లి మాత్రం రోడ్డుపై పడడంతో వెనకాల వస్తున్న లారీ ఆ మహిళ తలపై మీదుగా వెళ్లడంతో తల నుజ్జు నుజ్జయి ప్రాణాలు విడిచిందని తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తిరుపాజి వెల్లడించారు.

## చారకొండ కేజీబీవీలో వైద్య శిబిరం
### - బి ఆర్బీఎస్కే మెడికల్ అధికారి రమణ కుమార్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ఆర్బీఎస్కే కల్వకుర్తి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్బీఎస్కే మెడికల్ అధికారి రమణకుమార్ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్వో మంజుల, కేజీబీవీ ఏఎన్ఎం పుణ్యావతి, ఏఎన్ఎం లక్ష్మి, పాఠశాల టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజక వర్గం మల్దకల్ మండల కేంద్రంలో బిగ్ టీవీ చానెల్, శక్తి మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బిగ్ టీవీ యాజమాన్యం వారు వార్తలతో పాటు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు ఉచిత హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, పిఎఐఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల నిరసన



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లాకార్డులతో నిరసన తెలిపారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి ఆరోగ్య శ్రీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారని,ఆరోగ్య మిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలనీ, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం 22, 750 రూపాయలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య మిత్రల కు జీతభత్యాలు ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలని ,కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు .రాబోయే పిఆర్సి లో కనీస వేతనం 35వేలతో పాటు టీఏ,డీఏ సౌకర్యం కల్పించాలని, షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుండి పీహెచ్సీల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రులకు తిరిగి పి.హెచ్.సి లో నియమించాలన్నారు. ఆరోగ్యశ్రీ కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య శ్రీ ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆవుల ధర్మ, కృష్ణ, రమాదేవి, అంజనమ్మ ,మధు తదితర ఆరోగ్య మిత్రులు పాల్గొన్నారు.

### రాజాపూర్ లో సాయి చందు జయంతి వేడుకలు..
### ఆయన సేవలను స్మరించుకున్న బీఆర్ఎస్ నాయకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు కి. శే,వేద సాయి చందు జయంతిలి సందర్భంగా శు క్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సాయి చందు రాష్టానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్,యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్,ఆనంద్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ లు ఆర్ యాదగిరి, శ్రీను నాయక్ ,కిషంజీ,ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్, అల్లే శ్రీనివాస్,హాతీరం కెసిఆర్ సేవాదళ్ సున్నపు శ్రీనివాస్,బీసీ సెల్ శేఖర్ యాదవ్ ఎస్టీ సెల్ పండు, పార్టీ నాయకులు బీమగాళ్ల నర్సిములు,బైండ్ల నరసింహ,రంజిత్,ముస్తఫా నజీమ్,నవీన్,పల్లె రవి, శేఖర్, మల్లేష్,లక్ష్మయ్య,చంద్రయ్య అనిల్ కుమార్ యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోషణ్ అభియాన్ లో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజరాజేశ్వరి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో 1వ అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజరాజేశ్వరి పాల్గొని మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు,కిశోర బాలికలు,ఆరు నెలల లోపు చిన్నారులు తీసుకోవలసిన ఆరోగ్య ఆహార నియమాల గురించి కూలంకుశంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ మాధవి లత రెడ్డి,అన్నపూర్ణ,రమాదేవి,చెన్నమ్మ మంజుల దేవమణి బాలకిష్టమ్మ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి..!!

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఆమె నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా 3వ తరగతి విద్యార్థులచే తెలుగు వాచకం చదివించారు. విద్యార్థుల లెస్సన్ ప్లాన్ లను పరిశీలించారు. స్టాఫ్ రిజిస్టర్, విద్యార్థుల హాజరు శాతాన్ని చూశారు.అక్కడే కొనసాగుతున్న అంగన్ వాడి-1 కేంద్రానికి వెళ్లి శ్యామ్ మ్యామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని 6వ తరగతి గదికి వెళ్లి శనివారం జరిగే పేరెంట్స్ మీటింగ్ కు తల్లి దండ్రులను తప్పకుండా తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే శుక్ర, శనివారాల్లో జరిగే స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ లో ఏమి మాట్లాడుకున్నారనే విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. తరగతి గదిలో వెనక ఉన్న విద్యార్థులను ముందుకు, ముందు ఉన్న విద్యార్థులను వెనకకు మార్పులు చేర్పులు చేయాలన్నారు. గత సంవత్సరం పదో తరగతిలో 94శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారని, ఈసారి 100% ఉత్తీర్ణత రావాలన్నారు. ప్రతి రోజు పాఠశాలకు వస్తేనే హాజరు శాతం పెరుగుతుందని, తద్వారా ఫలితాలు కూడా మెరుగుపడతాయని ఆమె చెప్పారు. పదవ తరగతి లో ప్రతి ఒక్కరూ 9.5 జిపిఏ సాధించాలన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఈ పాఠశాలకు మళ్లీ ఒకసారి వస్తానని కలెక్టర్ తెలిపారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి. తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొల్లంపల్లి మహిళలు ఖాళీ కడవలు తీసుకొని జడ్పీ పాఠశాలలో ఉన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు.

# గబ్బిలాలకు నిలయంగా100 పడకల ఆసుపత్రి.

### - దుమ్ము ధూళి చెత్తతో నిండిపోయిన ఆసుపత్రి
### - వంద పడకల ఆసుపత్రి పైన కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు
### - బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**అలంపూర్ మేజర్ న్యూస్:** వెంటనే అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన కొండపాకల ఆసుపత్రిని ఈరోజు శుక్రవారం జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. అక్కడున్న పరిస్థితులను తెలుసుకొని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిలో పరికరాలు లేక బెడ్స్ లేక బూత్ బంగ్లా గా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మితం అయ్యిందనే అక్కస్తో వంద పడకల ఆసుపత్రిని బూతు బంగ్లా గా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందక ప్రాణాలు పోయే పరిస్థితి ఉందన్నారు. ప్రజలకు వైద్యం అందించాలనే సంకల్పంతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిపైన నిర్లక్ష్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. 100 పడకల ఆస్పత్రిలో గదులు దుమ్ము ధూళి చెత్తతో నిండిపోయినది, పై పెచ్చులు రాలి పడుతున్నాయి, 21 కోట్లతో నిర్మించిన అద్భుతమైన భవనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బూత్ బంగ్లా గా మార్చడం దుర్మార్గం అని అన్నారు.బెంగళూరు హైవే కు ఒక కిలోమీటర్ల దూరంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ప్రాణాలు పోయే పేషెంట్ కు కూడా ప్రాణాలతో బయటపడే పరిస్థితి ఉంటుందన్నారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజల చిరకాలవాంఛ అయినటువంటి వంద పడకల ఆసుపత్రిని నీరుగార్చిన సొంత పాలమూరు జిల్లా వాసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎందుకింత నిర్లక్ష్యం పాలమూరు మీద అని అన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. 100 పడకల ఆసుపత్రి పైన చిన్నచూపు విడనాడి ముఖ్యమంత్రి మరియు వైద్య శాఖ మంత్రి రాజనర్సింహ తక్షణమే నియోజకవర్గము పైన దృష్టి పెట్టి 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అలంపూర్ నియోజకవర్గ 100 పడకల ఆసుపత్రి పైన కక్ష విడనాడి ప్రజలకు వైద్యాన్ని అందించే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి వెంట మాధవ్, రామకృష్ణ, నరేష్ తదితరులు ఉన్నారు.

## దివ్యంగులా రాయితీ బస్ పాస్ శిబిరానికి అనూహ్య స్పందన



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలంలోని అన్నాసాగర్ గ్రామంలోని రైతు వేదికలో శు క్రవారం నిర్వహించిన దివ్యాంగుల రాయితీ టికెట్ బస్ పాస్ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. అన్నాసాగర్ గ్రామం తోపాటు ఉలిగుండం నర్సాపూర్ గ్రామాలకు చెందిన దివ్యాంగులు శిబిరానికి వచ్చేసి దరఖాస్తు చేసుకున్నారు. ఇట్టి క్యాంపు కు సహకరించి గ్రామానికి నారాయణపేట బస్ డిపో నుండి ఒక అధికారిని పంపించి దివ్యాంగుల రాయితీ బస్ పాసులపై సలహాలు సూచనలు తెలిపి దరఖాస్తుల అవకాశం కల్పించిన నారాయణపేట బస్ డిపో మేనేజర్ లావణ్య కు అలాగే శిబిరం ఏర్పాటు చేసిన మెన్స్ ఫైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్ కు దివ్యాంగులు ధన్యవాదాలు తెలియజేశారు మొట్టమొదటి సారిగా ఇలాంటి కార్యక్రమాలు దివ్యాంగుల కోసం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది ఇంతవరకు ఎప్పుడు ఇలాంటి కార్యక్రమాలు చేయలేదని అన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో అన్నాసాగర్, ఉలిగుండం నర్సాపూర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతహి సేవ పక్షోత్సవంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చేతే మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శివరాజ్, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై , శానిటేషన్ గురించి పలు సూచనలు సలహాలు విద్యార్థులకు సూచించారు. అక్టోబరు 2వరకు దాదాపు 15 రోజులు స్వచ్ఛతహి సేవ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లను వాడడం వల్ల భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పారిశుద్ధ్యంపై, అవగాహన కల్పించాలన్నారు. అనంతరం స్వచ్ఛతపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, మహదేవ్, వెంకటేష్ ,తాయప్ప, ఆంజనేయులు, శివాజీ, తాయప్ప ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



మరికల్ మేజర్ న్యూస్: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మరికల్ మండలం పసుపుల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మండల ఎంపీడీవో అధికారి కొండన్న మాట్లాడుతూ తడి పొడి హానికరమైన చెత్త గురించి వివరించి వాటిని వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. చెత్తను ఆరు బయట వేయడం వల్ల జరిగే అనర్ధాలను గురించి వివరించారు.ప్లాస్టిక్ వస్తువులను ఎక్కువగా వాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణి. విద్యార్థులు. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

